726) సామంతం / హుసేని

ప|| ఈతగవే నాకు నీకు నెంచి చూచితే | కాతరపుజీవులకు గలదా వివేకము ||

చ|| భారము నీదిగనక పలుమారు బాపములే | చేరి మొక్కులాన నే జేసితిని |
పేరడి దల్లిదండ్రులు బిడ్డ లేమిసేసినాను | వోరుచుక ముద్దుసేసుకుందురు లోకమున ||

చ|| కాన నీవుగలవని కడదాకా నేరములే | వేవేలు సేసితిని వెఱవక భావించుక |
యింటిదొర పసురము దెంచుకొని | యేవిధి బైరుమేసినా నెగ్గుసేయ డతడు ||

చ|| పుట్టించేవాడవు నీవు పొదలేవారము నేము | యెట్టుండినా నీకు బోదు యెన్నట్టికిని |
వొట్టుక శ్రీవేంకటేశ వోడగట్టినదూలము | అటునిట్టు బొరలినా నండవాయ దెపుడు ||